# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : శనివారం 24 మే 2025

DIGITAL EDITION


# మనమంతా టీమిండియాలా కలిసి పనిచేయాలి..




ప్రజా గొంతుక డెస్క్ నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగింది. న్యూఢిల్లీలో జరిగిన గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం థీమ్ 'డెవలప్డ్ స్టేట్ ఫర్ డెవలప్డ్ ఇండియా2047'.సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధిలో వేగం పెంచాలన్నారు. కేంద్రం, రాష్ట్రాలు అన్నీ కలిసి టీం ఇండియాలా కలిసికట్టుగా పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు. అభివృద్ధి చెందిన భారతదేశమే ప్రతి భారతీయుడి లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అన్నారు.భారత్‌లో పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తులో నగరాల కోసం మనం పని చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, సుస్థిరత మన నగరాల వృద్ధి ఇంజిన్‌లుగా ఉండాలన్నారు. ప్రపంచ ప్రమాణాలతో సమానంగా రాష్ట్రాలు కనీసం ఒక పర్యాటక ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలి. అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి.. ఒక రాష్ట్రం - ఒక ప్రపంచ గమ్యం.. దీంతో పొరుగున ఉన్న నగరాలు కూడా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు.

# కవితకు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్



ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్ కు కల్వకుంట్ల కవిత లేఖ రాయడంపై తొలిసారిగా గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. టిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ లేఖలు రాయడం సహజం.కవిత లేఖ పెద్ద విషయం కాదు. అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు.లోపల మాట్లాడితేనే మంచిది. పార్టీలో అందరం కార్యకర్తలమే అందరం సమానమే.' అని వ్యాఖ్యానించారు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్ రెడ్డి.. ఆ దయ్యాన్ని ఎలా వదలకొట్టాలి అనేదే మా తాపత్రయం అన్నారు కేటీఆర్.పార్టీలో అంతర్గతంగా చెప్పాల్సిన విషయాలు బహిరంగంగా మాట్లాడడం కరెక్ట్ కాదు అని ఫైర్ అయ్యారు కేటీఆర్. రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కేటీఆర్. గతంలో యడ్యూరప్ప హౌసింగ్ స్కామ్‌కు పాల్పడినప్పుడు ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారన్నారు.

# సిస్టర్ స్ట్రోక్ కు కేటీఆర్ చిన్నమెదడు చితికిపోయింది

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ ఆరోపణలను తిప్పి కొట్టిన సీతక్క ఆయన పైన ఘాటుగా విమర్శలు చేశారు. సిస్టర్ స్ట్రోక్ కు కేటీఆర్ కు చిన్న మెదడు చితికి పోయింది అంటూ సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమిషన్లు తీసుకున్నప్పుడు లేని భయం, ఇప్పుడు విచారణ కమిషన్ ముందుకు రావడానికి ఎందుకంటూ ప్రశ్నించారు. అబద్దాల పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ నడుస్తోందని పేర్కొన్నారు.తాజాగా కవిత చెప్పిన దెయ్యం బహుశా కేటీఆర్ నే కావచ్చని సీతక్క వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు పొందడం కోసమే కేటీఆర్ పదేపదే ఈడీ ప్రస్తావన తెస్తున్నారని సీతక్క ఆరోపించారు.





# బీఆర్ఎస్ 3 ముక్కలు కాబోతోంది

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతోందని విమర్శలు చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. కేసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలని ఫైర్ అయ్యారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.కవిత, కేటీఆర్ మధ్య వైరం కోసం హరీష్ రావు ఎదురు చూస్తున్నారని.. ఇంట్లో కుంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతం అవుతున్నారని ఆగ్రహించారు.సొంత చెల్లి ఏకు మేకు కావడంతో కవిత ఎపిసోడ్ డైవర్ట్ చేయడానికి సీఎం రేవంత్ పై కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు%ొ% పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పిదాలను కవిత ఎత్తి చూపారని వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం



# ఈనెల29వరకు అతిభారీవర్షాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో వాతావరణంలో భిన్నమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొద్దసేపులు ఎండలు, ఆ కాసేపటికే వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ శాఖ ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది.నెల 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 28న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఈ నెల 29న కూడా రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# చంద్రబాబును చూసి నేర్చుకోండి

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న నీతి ఆయోగ్ భేటీకి ఏపీ సీఎం హెూదాలో చంద్రబాబు హాజరు కాగా.. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇందులో వికసిత్ భారత్ కు సంబంధించి రాష్ట్రాలు తమ సూచనలు, సలహాలను పంచుకుంటున్నారు. ఇదే క్రమంలో సీఎం చంద్రబాబు కూడా తన వంతుగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏపీలో తాను అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంతో పాటు ఎన్డీయే ప్రభుత్వాల ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి అంశాలను కూడా చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్రం సహకారం కోరారు.చంద్రబాబు ప్రజెంటేషన్ ను పూర్తిగా విన్న ప్రధాని మోడీ.. కీలక వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ కోసం చంద్రబాబు ఇచ్చిన సూచనల్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. చంద్రబాబు ఇచ్చిన సూచనల్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించాలని ప్రదాని మోడీ సూచించారు. చంద్రబాబు సూచనలు వికసిత్ భారత్ కు ఉపయోగపడేలా ఉన్నాయని కితాబిచ్చారు. ప్రధాని మోడీతో పాటు ఈ భేటీకి హాజరైన ఇతర వక్తలు కూడా చంద్రబాబు సూచనల్ని స్వాగతించారు.





# అకార వర్షానికి తడిసిన

# ప్రతి వడ్ల గింజను కొంటాం.

అని తెలిపిన పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 24:మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామంలో అకాల కారణంగా కురుస్తున్న వర్షం వలన వడ్ల తడవడం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని వేరే కొనుగోలు కేంద్రంలో ఉన్న లేబర్ ని తీసుకువచ్చి కొంతన్ పల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యని దగ్గర ఉండి వడ్లను హమాలీలతో నింపిపీస్తున్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి , రైతులతో మాట్లాడుతూ ప్రతి తడిసిన ధాన్యం గింజని ప్రభుత్వం కొంటాదని రైతులకు చెప్పడం జరిగింది.




# చికిత్సపొందుతూ

# యువకుడు మృతి...

ప్రజా గొంతుక ప్రతినిధి, జోగులాంబ గద్వాల జిల్లా.చికిత్స పొందుతున్న ఓ యువకుడు,శుక్రవారంమృతిచెందినట్లుగ్రామస్తులు తెలిపారు.వారి కథనంమేరకుజోగులాంబగద్వాలజిల్లాఇటిక్యాల మండలంచాగాపురం గ్రామానికి చెందినబోయశివకుమార్(21)ను,బాగాచదువుకోవాలనికుటుంబసభ్యులుమందలించడంతోమనస్థాపానికిగురయ్యాడు.గురువారంఇంట్లోఎవరికిచెప్పకుండా శాంతినగర్ కు వెళ్లి గడ్డి మందు తాగి తిరిగిఇంటికివచ్చిపడుకున్నాడు.గుర్తించినకుటుంబ సభ్యులువెంటనే చికిత్స నిమిత్తంకర్నూల్ సంజీవని ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్సపొందుతూశుక్రవారం సాయంత్రంమృతి చెందారు చేతికొచ్చిన కుమారుడు కళ్ళముందే విగతజీవిగామారటంతో కుటుంబసభ్యులరోదనలుకన్నీరుమున్నీరయ్యారు.గ్రామస్తులు,స్నేహితులువిచారంవ్యక్తంచేశాం

# చెంచులకు ప్రత్యేక కోట

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో వెనకబడిన జాతులకు ఇందిరమ్మ ఇండ్ల పంపకాలలో చెంచులకు ప్రత్యేక స్థానం.

డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికి చర్ల గ్రామంలోని చెంచులకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చెరువతో చెంచులకు 43 ఇండ్లు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,జలీల్ భాయ్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ ఎల్లన్న,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,బాల్ రెడ్డి,నారాయణ,
గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనునిత్యం అందుబాటులో

# ఎమ్మెల్యే కెపి. వివేకానంద



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.



## బొమ్మ మహేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా

# పండ్లు, బ్రేడ్ పంపిణీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా శ్రీ కృష్ణ నగర్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ,సాయి సహకార్ అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణి చేశారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ....టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చెయ్యాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మరింత బలం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,నర్సింహా రావు ఎటిఎం,డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి సాయి గౌడ్, పూర్ణచందర్, మురళి,వీరబాబు,బుచ్చి రెడ్డి,మోటే శ్రీనివాస్,షాకీర్, గోపాల్, గుమస్తా మధు, జంగిర్, రిజ్వన్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే

# లక్ష్యమన్న శంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను తెలియజేసారు.సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ సేవలు

# మరువలేనివన్న ఏసురత్నం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట శాఖ సిపిఐ ఆఫీస్ దగ్గర శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి అధ్యక్షతన స్వర్గీయ కామ్రేడ్ నల్లమల్ల గిరిప్రసాద్ ఫోటోకు దండలేసి 29వ వర్ధంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె ఏసు రత్నం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఉమా మహేష్ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కే స్వామి లు మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టు ఉద్యమకారులు కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ పేదల కోసం కార్మిక కర్షకులను ఏకం చేస్తూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వేనలేని పోరాటం చేసిన మహనీయులు గిరి ప్రసాద్ అని అన్నారు. ఇలాంటి మహనీయుల వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వమే నిర్వహించి రాబోయే తరాలకు వాళ్ళు చేసిన సేవలను పాఠ్య పుస్తకాలలో చేర్చి సమాజానికి చేసిన మేలును యువతి యువకులకు గుర్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆనాటి నాయకులు మానవసేవే మాధవసేవ అనే విధంగా పనిచేస్తే ఈనాటి నాయకులు మనసేవ మన సంపద మన స్వార్థం,సొంత లాభాల కోసమే రాజకీయాల్లోకి వస్తున్నారని అన్నారు. రోజుకో పార్టీ జెండాలు మోస్తూ కోట్లకు పరిగెత్తుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇలాంటి బూర్జువ పార్టీలను బొంద పెట్టి స్వార్థ రాజకీయాలు లేని కమ్యూనిస్టులను ఎన్నుకుంటే ప్రజల కోసం ప్రతినిత్యం పనిచేస్తారని అన్నారు.అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి కలబడి కొట్లాడేది కమ్యూనిస్టులు ఒక్కరేనని, సిపిఐ కమ్యూనిస్టు వైపు యువతీ యువకులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున చేరాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చిగురు వెంకటేష్,కుత్బుల్లాపూర్ మండల సహాయకార్యదర్శిలువి హరినాధరావు,చల్లపల్లి రాములు,ఆవుల కృష్ణ, నరసింహారెడ్డి,జానకిరాములు,నారాయణ గౌడ్, శంకర్, జంబు ఇమామ్,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి

# పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ నియోజకవర్గంప్రజా గొంతుక ప్రతినిధి 24 మే 2025 ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన %వీణ%.మిస్బా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆరోగ్య సమస్య నుండి అధిగమించడానికి బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేపించాలని అందుకోసం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ తెలియజేయడంతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి తో మాట్లాగా వెంటనే స్పందించి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద %ూాజ% ద్వారా ?500000/-(ఐదు లక్షలు)రూపాయలు మంజూరు చేయించి,ఈరోజు %ూాజ% పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులకు పరమేశ్వర్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకాఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ ,శ్రీకాంత్ రెడ్డి,పర్వతాలు పాల్గొన్నారు.




# నూతన ఏసీపీ ని కలిసిన

# అధ్యక్షులు కర్క నాగరాజు

ప్రజా గొంతుక కూకట్పల్లికూకట్పల్లి నూతన ఏసీపీగా ఇటీవల భాద్యతలు చేపట్టిన రవి కిరణ్ రెడ్డి ని ఏసీపీ కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... శాంతి భద్రతల విషయం లో ముక్కుసూటి గా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి నాయకులు జగన్, పాషా, రమేష్ పాటిల్,కర్క మహేష్, జక్కుల అశోక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన

# స్వర్ణ మల్లిక ని సన్మానించిన...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 ( ప్రజా గొంతుక ):శనివారం గద్వాల పట్టణం అడ్వకేట్ సురేష్ కుమార్తె స్వర్ణ మల్లిక సివిల్ జడ్జిగా ఎంపికైన శుభ సందర్భాన్ని తెలుసుకున్న మల్దకల్ మండల మాజీ ఎంపీపీ ఆర్.సవారమ్మ గోవిందు జీవరత్నం కలిసి అడ్వకేట్ సురేష్ నివాసానికి చేరుకొని వారి కుమార్తె స్వర్ణ మల్లిక ను శాలువతో పాటు పూలమాల తో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సవారమ్మ గోవింద్ మాట్లాడుతూ...అడ్వకేట్ సురేష్ కుమార్తె స్వర్ణ మల్లిక విద్యను నమ్ముకొని కష్టపడి చదువుతూ...తల్లిదండ్రుల ఆశయాలను,గురువుల ప్రోత్సాహాన్ని వమ్ము చేయకుండా చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జీ గా ఎన్నికవడం అభినందనీయమని అన్నారు.నేటి విద్యార్థులు స్వర్ణ మల్లిక ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన

# కార్యదర్శిగా మెరుగు నారాయణ



ప్రజా గొంతుక న్యూస్( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)రామకృష్ణాపూర్ పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 ప్రధాన కార్యదర్శిగా మెరుగు నారాయణ శనివారం నియమించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలో మరికొంతమందితో పూర్తి కమిటీని ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోలు దాసరి, శ్రీనివాస్, మామిడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరములు

# రెగ్యులరుగా నిర్వహిస్తాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ నందు గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేడు పోలీస్ డిపార్టుమెంట్ నిర్వహించబడుతున్న రక్తదాన శిబిరమును వి.శివ నాయక్ భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్, భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంయుక్తంగా ప్రారంభించినారు. తదుపరి వి. శివ నాయక్. విక్రాంత్ కుమార్ సింగ్ ఈ శిబిరంలో రక్తదానం చేసినారు. వారిని రెడ్ క్రాస్ సభ్యులు న్యాయవాదులు అభినందించినారు. ఈ సందర్భంగా వి. శివ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి ఎక్కువగా ఉన్నదని తెలిసి ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడుతున్నదని, జ్యూడిషియల్ డిపార్టుమెంట్ రక్తదాన శిబిరములను క్రమ పద్ధతిలో ముమ్ముందు కూడా నిర్వహించుటకు తోడ్పడుతుందని తెలిపినారు. తదుపరి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి పుట్టుకతో సంక్రమిస్తుందని, రోగులకు ప్రతి 30 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుందని, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ముమ్ముందు రెగ్యులర్గా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని, ఇందుకు పోలీస్ డిపార్టుమెంట్ సహకరిస్తుందని తెలుపుతూ యువత, పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. వారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అభినందించినారు. ఈ సందర్భంగా ఐఆర్ సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ కు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని, దీని వలన వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రూ.4000/- విలువైన మందులు, రవాణా మరియు పౌష్టికాహారం అందింపబడునని తెలుపుతూ వారికి ధన్యవాదాలు చెప్పినారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు,జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, డా.ఏ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, డా. రామక్రిష్ణ,న్యాయవాది మాదిరెడ్డి రమణారావు,తిప్పన సిద్దులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం,ఎ.జగదీష్,పల్లంటి దేశప్ప, జి.ఎస్.శంకర్రావు,బి.వెంకటరెడ్డి, డా.వై. భాను ప్రసాద్,అలీంఖాన్,బి.వి. రమణారెడ్డి,ఆదినారాయణ, న్యాయవాదులు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ): 34వ వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న మల్దకల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ దామ నాగరాజు లక్ష్మీదేవి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులతో మీ దాంపత్యం కలకాలం వర్ధిల్లాలి కోరుతూ... శుభాకాంక్షలు తెలియజేశారు.

## తరుగు దొపిడిని తగ్గించకపోతే

## త్వరలోనే...నిరాహార దీక్ష చేపడతా,

### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ):ధాన్యం కేంద్రాలలో దోపిడికి గురవుతున్న రైతులు రైతులను దోపిడీ చేస్తున్న సెంటర్ నిర్వాహకులు అలంపూర్ నియోజకవర్గం.. ఐజ మండలంలోని సింధూనూర్ ఐకెపి సెంటర్..జిల్లాలో ఉన్న 69 కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి.కలెక్టర్ గారికి ఎన్నిసార్లు విన్నవించిన మారని పరిస్థితి.తరుగు పేరు మీద ప్రతి బస్తాకు బస్తా బరువు కాదని అదనంగా 700 గ్రాములు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు...కింటాం కు 2కెజిలా తరుగుతరుగు పేరు మీద బినామీల మీద మార్చి సొమ్ము చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు..రైతు సొమ్మును కాజేసినోన్ని చరిత్ర క్షమించదు..రైతుల రక్తాన్ని జలగల లాగా పీల్చుకు తింటున్న కాంగ్రెస్ సర్కార్. ప్రశ్నించే రైతులపై కొనుగోలు సెంటర్ల దగ్గర బ్లాక్ మెయిల్ పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు.

# కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ):దివంగత మాజీ మావోయిస్టు అగ్రనాయకుడు పటేల్ సుధాకర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఆయన సొంత గ్రామం మల్దకల్ మండలం కుర్తి రావాల చెరువు గ్రామంలో ఆయన సోదరులు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, పటేల్ జనార్దన్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆయన స్తూపం వద్ద పూలమాల ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. 2009లో తాడిత పీడిత ప్రజల కోసం పోరాడి అశువులు బాసిన పటేల్ సుధాకర్ రెడ్డికి లాల్ సలాం అన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి

# దేవాలయంలో భక్తుల సందడి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక):ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఏవోసత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ గ్రామానికి చెందిన గద్వాల టీచర్ సాయన్న కవిత దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.



## వివాహ వేడుకకు హజరైన...

# అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ గారి కుమారుడు ( భాస్కర్ వెడ్స్ పల్లవి ) ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిట్టల విజయ గారి పార్థీవ దేహానికి

# నివాళులర్పించిన ప్రముఖులు.





వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 24 మే 2025.నమస్తే తెలంగాణ ( నర్సంపేట ) సీనియర్ రిపోర్టర్ పిట్టల కుమార్ తల్లి గారైన పిట్టల విజయ గారు ఈరోజు ఉదయం మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ ,కుసుమ నరేందర్ లు పాల్గొన్నారు.



## ముద్దసాని పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల ఉపాధ్యక్షుడు

# నన్నెబొయిన రమేష్ యాదవ్.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 24 మే 2025. చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్...నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన ముద్దసాని సత్యనారాయణ రెడ్డి చెన్నారావు పేట మండల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు.. కాగా నిన్న ఉదయం గుండె పోటు రాగ హాజరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.కాగా ఈ రోజు ఉదయం ఆయన స్వగృహం వద్ద ముద్దసాని పార్ధీవ దేహానికి మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ళ పెళ్లి నర్సయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్, అజ్మీరా రాజు తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వ స్పందన"

ప్రజాగొంతుక( పాపన్నపేట మే 24) మండల కేంద్రం పరిధిలోని తల్లిదండ్రులు లేని కుర్తివాడ చిన్నారుల కు ఆర్థిక చేయూత నిచ్చుటకు గాను పి ఆర్ టి యు టి ఎస్ పాపన్నపేట మండల శాఖ పిలుపు మేరకు పాపన్నపేట మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుండి అపూర్వ స్పందన వచ్చింది . సీఆర్పి దేవయ్య ద్వారా పూర్తి సమాచారం తెలుసుకొని పిల్లల కనీస అవసరాల కొరకు మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 26 వేల రూపాయల ఆర్థిక చేయూతనిచ్చారు. ఈ రూపాయలను పీ ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ ,జిల్లా కార్యదర్శి స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్, మండల కార్యదర్శి నాగేశ్వర్, జిల్లా బాధ్యులు సాయిలు, మధుసూదన్ మరియు సిఆర్పి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల

# ఎంపికను పూర్తి చేయాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక):శనివారం ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని అన్నారు. పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత ఎ.ఈ.లు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించా లన్నారు.ఎ.ఈ లు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులు నిర్మాణం పనులను ప్రారంభించుకొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున,అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని,అలాగే సెక్టార్ వారీగా నాన్ లింకేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సోమవారంలోపు లబ్ధిదారుల బ్యాంక్ వివరాల నిర్ధారణను పూర్తి చేసి,తుది జాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అన్నారు.అధికారులు,బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పి.డి హౌసింగ్ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు,స్పెషల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకలలో పాల్గొన్న...

## - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 24 (ప్రజా గొంతుక ):గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం రంగాపురం తాండలో నర్సింహులు నాయకే పల్లవిగద్వాల మండలం గోనుపాడు గ్రామంలో సంధ్యమధు ల వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్, మహానంది రెడ్డి, రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప,కృష్ణ,ఎల్కూర్ తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

# మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నా...

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు టి.రామాంజనేయులు,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద తాండ్రపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మరియు దేవాలయ ప్రారంభోత్సవ సందర్భంగా పెద్ద తాండ్రపాడు గ్రామ వాల్మీకిబోయ కుల బంధువులందరి ఆహ్వానం మేరకు మరియు వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసి నటువంటి వాల్మీకిబోయ ముద్దుబిడ్డ - జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు టి.రామాంజ నేయులు మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ సాదరంగా స్వాగతం పలికారు.రామాంజనేయులు నూతన వాల్మీకి దేవాలయంలోని మహర్షి వాల్మీకి విగ్రహాని దర్శించుకున్న అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది...రామాంజనేయులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్నికలు ఏవైనా సరే గల్లీ నుంచి ఢిల్లీ దాకా పార్టీలు ఏవైనా సరే మనమంతా ఒక తాటిపైకి వచ్చి ఐక్యతతో మన వాల్మీకి బిడ్డలు ఎవరైనా పోటీ చేస్తే వారికి కచ్చితంగా మనము సపోర్టుగా ఉండి మన వాల్మీకి బిడ్డలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని...రానున్న రోజుల్లో మనమంతా ఏకతాటి పైకి వచ్చి ఎస్టీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి...మనము అభివృద్ధి చెందాలంటే ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎదగాలి అంటే మనమంతా ఐక్యమత్యంతో ఉంటూ మన ఓటు మనమే వేసుకోవాలి...మన వాల్మీకిబోయలకు ఏ కులవృత్తి లేదు కావున మనము అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాం అని తెలియాజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల తాలూకా వాల్మీకి సేవా సంఘం మాజీ అధ్యక్షులు దేవదాస్ నాయుడు, వాల్మీకి నాయకులు మహేష్ నాయుడు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటె, బీజేపీ నాయకులు శ్యామ్ రావు,పాండు, జమ్మిచేడు రాజు యాదవ్,రమేష్ ముదిరాజ్,పెద్దతాండ్రపాడు వాల్మీకి విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు బోయ జమ్మన్న,బోయ మల్లిఖార్జున్, గ్రామ వాల్మీకి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రయత్నం

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 24 మే 2025.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో,ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి, తడిసిన ధాన్యాన్నికొనుగోలు చేయాలని వినతి అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. దీనికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనేవరంగల్ జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో 6350/-మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జీవో జారీ చేయడం జరిగింది. దీంతో రైతులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి యే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ముద్దసాని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పాలయి శ్రీనివాస్



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 24 మే 2025. చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన ముద్దసాని సత్యనారాయణ రెడ్డి చెన్నారావు పేట మండల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. కాగా నిన్న ఉదయం గుండె పోటు రాగ అజరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.కాగా ఈ రోజు ఉదయం ఆయన స్వగృహం వద్ద ముద్దసాని పార్థీవ దేహానికి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామస్తులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆంగ్ల స్టోరీ కార్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/రాయికల్ మే 24జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 5 రోజుల ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమం లో ఎంపీపీఎస్ రాయికల్ (ఐసి) ఉపాధ్యాయులు దొంతి సతీష్ తయారుచేసిన సరికొత్త ఆంగ్ల స్టోరీ కార్డు లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ వినూత్న కార్డులు చిన్నపిల్లలకు చదువును సరదాగా మార్చడానికి, ప్రాథమిక విద్యార్థులలో పఠన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడ్డాయి.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దొంతి సతీష్ అంకితభావాన్ని ప్రశంసిస్తూ ఉపాధ్యాయులు ఇలాంటి సృజనాత్మక ప్రయత్నాలు మన పిల్లలలో అభ్యాసం పట్ల నిజమైన ఆసక్తిని రేకెత్తిస్తాయి అని అన్నారు జిల్లా విద్యాధికారి రాము నాయక్ మాట్లాడుతూమండలంలోని ఉపాధ్యాయులు అందరూ ఈ 5 రోజుల వృత్యంతర శిక్షణని సద్వినియోగం చేసుకోవాలని మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను మెరుగు పరచుకొంటూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం మండల రీసోర్స్ పర్సన్ లకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మరియు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# సారూ.. ఇండ్ల పైన కరెంటు తీగలు తీసేయరా

వానగాలికి ప్రమాదంతో పొంచి ఉన్న కరెంటు తీగలు.
గ్రామ కాంగ్రెస్ పార్టీ సలహాదారులు మాసగల్ల రాములు.







కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికిచర్ల గ్రామం హరిజనవాడలో ఇండ్లపైన కరెంటు తీగలు తొలగించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ సలహాదారులు మాసగల రాములు కరెంటు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఐదు ఆరు సంవత్సరాలు నుండి కరెంటు అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెట్టినట్లు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు వర్షాకాలం సంభవిస్తుంది కాబట్టి వానగాలికి ఈదురు గాలులు వచ్చినప్పుడు కరెంట్ తీగల నుంచి ప్రజలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని తెలిపారు.కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజా పాలనను గుర్తించుకొని కరెంటు ఉన్నత అధికారులు ఏఈ వెంటనే స్పందించి ఈ ఇండ్ల పైన ఉన్నటువంటి కరెంటు తీగలను 11 కేజీ కరెంటు తీగలను తొలగించాలని అన్నారు.ప్రమాదం జరిగినంక వైర్లను తొలగించే బదులుగా ప్రమాదం జరగ కన్నా ముందే ఈ 11 కేజీ కరెంటు తీగలను ఇండ్లపై నుంచి తొలగించే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు

# నారాయణపురం టిడిపి నూతన మండల కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గ పరిధిలోని సమస్తాన్ నారాయణపుర్ మండలంలో తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు శ్రీ గుమ్మడి అంజిరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్న కానీ తెలుగుదేశం పార్టీకీ ప్రత్యేక గుర్తింపు,విలువలు, విశ్వసనీయత కలిగి ఉంటుందని,అలాగే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గారు ఏ ముహూర్తాన పార్టీని పెట్టారో కానీ అదే విలువలతో ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గాని,ఆనాడు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోమ్ మరియు పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రివర్యులు ఎలిమినేటి మాధవ రెడ్డి అదే విలువలతో రాజకీయాలు చేశారు.అలాంటి గొప్ప పార్టీలో ఉన్నందుకు నేను చాలా గర్విస్తున్నానని చెప్పుకొచ్చారు. నారాయణపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా అవ్వారి సుబ్బారావు కార్యదర్శిగా కటేపల్లి యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఏనుగుల గోపాల్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి,కుందారపు యాదయ్య, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటలపై శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ మే 24 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం మే 5 నుండి జూన్ 13 వరకు జరగనుండగా అందులో భాగంగా మూటపల్లి గ్రామంలో ఏ ఈ ఓ సౌందర్య ఆధ్వర్యంలో పొలాస శాస్త్రవేత్త లతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా వారు రైతులకు పలు సూచనలు చేస్తూ యూరియా వాడడం అదేవిధంగా విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల కలిగే నేలలో సారవంతం తగ్గుతుందని అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయం జీవన ఎరువుల వాడకం, పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడల నివారణ నుండి పంటలను కాపాడుకోవచ్చని మరియు నీటి వినియోగం గూర్చి కూడా రైతులకు వివరించారు మరియు రైతులు వారి యొక్క సందేహాలకు సమాధానాలు ఇస్తూ పొలాస అగ్రికల్చర్ కాలేజ్ శాస్త్రవేత్తలు వారికి అవగాహన కల్పించారు . ఏ ఈ ఓ సౌందర్య మాట్లాడుతూ గ్రామంలో రైతులకు పంటలపై అవగాహన పెంచుకొని ఏదైనా సమస్య ఉన్నచో , ఏ సమయంలో ఏ పంటలు వేసుకోవాలనే వాటి వివరాల కొరకు సంప్రదించినచో రైతులకు వివరాలు ఇవ్వగలనని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, ఎలేటి రాజేందర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సైనికులకు మద్దతుగా గజ్వేల్ లో తిరంగా యాత్ర

## -భక్తిరత్న రామకోటి రామరాజు

ప్రజా గొంతుక గజ్వేల్ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ భారత సైనికులకు మద్దతుగా శనివారం నాడు గజ్వేల్ లో తిరంగ యాత్ర చేపట్టారు.కుల,మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పౌరులంతా పాల్గొని ర్యాలీని విజవంతం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సైన్యం గొప్పతనం నేడు ప్రపంచం అంత చెప్పుకోవడం వారు చూపించి ధైర్య సాహసాలు ఎంతో గొప్పవన్నారు. వారి ప్రాణాన్ని పణంగా పెట్టి మన దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రతి సైనికుని పాదాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని సందీప్, శ్యామ్, సంపత్, చారి, మహేష్, కిష్టాగౌడ్, రేణుదాస్ పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో 5 రోజుల వృత్యాంతర ఉపాధ్యాయ శిక్షణలో ఆర్పీలుగా వ్యవహరించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మరియు మండల విద్యాధికారి అబీబ్ అహ్మద్ కు పిఆర్టీయూ మండల శాఖ తరపున సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వ రాజ్,రాష్ట్ర బాధ్యులు సతీష్,వీరేశం, కిష్టయ్య,వెంకటయ్య,జిల్లా బాధ్యులు సుదీర్ కుమార్,ఆనంద్ కుమార్,రాములు,మహేష్, దేవులా,మరియు మండల బాధ్యులు దస్తయ్య,సంతోష్ శేఖర్, మల్లేష్,మహిళా కార్యవర్గ సభ్యులు అపర్ణ,అనురాధ,మౌనిక, రాధిక ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన అన్ని హామీలు హామలు చేస్తాం.

## వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో..రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలుకు చేస్తాం. అనీ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లో శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృతం గా పర్యటించారు. మండలం లోని రాకాసి తండా, పతర్లపాడు మహమ్మదాపురం బోడతండా తెట్లపాడు గ్రామాలలో . పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.. రాకాసి తండా పాతర్లపాడు గ్రామాల్లో లబ్దిరులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో..రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డుకు సన్నబియ్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.రాబోయే రోజుల్లో మిగిలిన పథకాలు అమలుకు చేస్తాం. అనీ మంత్రి పొంగులేటి అన్నారు,గత 10 సవత్సరాలు పాలించిన నాయకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులు చేశారు..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.అని తెలిపారు.పేదవారి ప్రభుత్వంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం అని ఈ సందర్భం గా హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలర్ సాహెబ్, తహసీల్దార్.లూథర్ విలియన్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకమిటి చైర్మన్ శివరామకృష్ణ ,ఎం ఎం వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు పొట్ల కిరణ్ కుమార్,మాజీ ఎంపీపీ లు మంగీలాల్ , అశోక్ , రామ్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు నర్సయ్య సునీత ,వెంకట్ రెడ్డి , రమేష్ , నగేష్ ,ఎంపీటీసీ లు గ్రామ నాయకులు చీమ్లా , నగేష్ , ఉపేందర్ ,రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత సరిపోక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిది ని మంజూరు చేయించారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు బోదాస్ గట్టయ్య-60,000/-, ప్రగతి నగర్ వాసులు పోసాని సీత కళ్యాణి - 60,000/-, 132 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు నార్లకంటి కృష్ణ -60,000/-, చింతల్ వాసులు దార శాంతి స్వరూప్-60,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు ఇందుర్తి రఘుపతి రావు -60,000/-, కుత్బుల్లాపూర్ వాసులు కావడి భాగ్యలక్ష్మి -47,500/-, 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/- %జవీ=ఖీ%-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు.ఈ సందర్బంగా అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో నిర్వహించిన ఫౌండేషన్ అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్.ఎల్.ఎన్) ఉపాధ్యాయ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని పిలుపునిచ్చారు.నాణ్యమైన విద్యను అందించటం ద్వారా మాత్రమే పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు తదితర అవసరాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అమలుచేసి, విద్యార్థుల అభ్యాసంలో మెరుగుదల తీసుకురావాలన్నారు. అలాగే, విద్యా వ్యవస్థలో నూతనంగా ప్రవేశపెట్టబోయే సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక భాషా మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాలు, కృత్రిమ మేధస్సుతో కూడిన బోధన విధానాలను విద్యార్థులకు అందించేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జీవన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌరి శంకర్, గోపాల్ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల కోసం పాటు బడాలి

## -బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "వృత్యంతర శిక్షణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అవసరమైన విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా మేము, విద్యార్థుల తల్లిదండ్రులు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వ కనుసన్నల్లో నడుపుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేదలకు నాణ్యమైన విద్యను పాలకులు దూరం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందాన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను యదేచ్చగా పెంచుకుంటున్నా విద్యా సంబంధిత అధికారులు, పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఎలాంటి అనుమతులు లేకున్నా నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ఆవహించాయి. ప్రభుత్వాన్ని నడిపే,మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే,టీచర్ ఎం.ఎల్.సి లు విద్యా సంస్థలను నడిపిస్తూ విద్యను వ్యాపారం చేస్తుంటే పేద విద్యార్థులకు ఎం న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకుల బుద్ధి మారడంలేదని అన్నారు. ఇప్పటివరకు తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం విదపై పాలకులకు ఉన్న చిత్త శుద్ధి కనబడుతుందని అన్నారు. వెంటనే ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించి అందరికి సమాన నాణ్యమైన విద్యను అందించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఇ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు,చౌటుప్పల్ మండల కార్యదర్శి తెగుల్ల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,పుట్టల ఉదయ్ కుమార్,పొట్లచెర్వు గాయత్రి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి




ప్రజా గొంతుక న్యూస్,(మే24) సూర్యాపేట: తెలంగాణ ఉద్యమ కళాకారిణి కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం భక్తాలపురం గ్రామానికి చెందిన నట్టల స్వప్న అలియాస్ భాగ్య ఇటీవల సాంస్కృతిక సారధిలో ఉద్యోగం రాలేదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరాల యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి ఆధ్వర్యంలో స్వప్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో 550 మంది మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి నిజమైన కళాకారులకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ప్రజాపాలన ప్రభుత్వం ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇచ్చి స్వప్న కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు నకిరేకంటి చిరంజీవి, పాముల క్రిష్ణయ్య, మల్లెపాక లింగయ్య, ఆకారపు ఉపేందర్, చెరుకు శైలేందర్, పోలంపల్లి వినయ్, భోయిళ్ల వెంకటమ్మ, ములకలపల్లి సంతోషి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా గొంతుక న్యూస్ పాత్రికేయ మిత్రుల తరపున పెళ్లిరోజు శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దాంపత్య జీవితం అనే ప్రయాణంలో ప్రతి అడుగు ఏడు అడుగులతో ప్రారంభించబడింది..ఈ ప్రయాణం కష్ట నష్టాల నడుమ కొనసాగుతూ గుప్పెడంత ప్రేమతో కొండంత బంధాన్ని ఏర్పచుకున్నావారేభార్య భర్తలు...!సూర్యుడుల భర్త తన ప్రేమ ను కిరణాలుల ప్రసరింప చేసినపుడు..భార్య హృదయం పుష్పంల చిరునవ్వుతో విచ్చుకుంటుంది..ప్రేమ ను ఇచ్చి పుచ్చు కున్నావారే భార్య భర్తలు అయితే..ఒకరికోసం ఒకరు ప్రాణాన్ని లెక్కచేయని వారు..సుదర్శనచారి -రమాదేవి దంపతులు...! సీతారాముడులఅన్యోన్య మైన జీవితాన్ని కొనసాగించాలని కోరుకుంటూ..ప్రజాగొంతుక న్యూస్.పాత్రికేయ మిత్రుల తరుపున హృదయ పూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైనటువంటి 19 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మొహబత్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్టిఫికెట్లు అలాగే ముగ్గు వేయించడం జరిగింది కేఎల్ఆర్ చొరవతో ఆధ్వర్యంలో మహా అద్భుతంగా మాకు 19 ఇల్లు రావడం జరిగింది అందులో ఈరోజు ఐదు ఇల్లు ముగ్గు వేయడం జరిగింది ఇదంతా గ్రామ శాఖ అధ్యక్షుడు శివ యాదవ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మాజీ వార్డ్ మెంబర్స్ కోత్ర చక్రియ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమ్లు నాయక్ ఎం. రాజు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మొహబ్బత్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జి కిచ్చన్న గారిలక్ష్మారెడ్డి అలాగే దీప భాస్కర్ రెడ్డి అన్నకి కృతజ్ఞతలు తెలుపుతూ... మీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివ యాదవ్



# కర్రే చక్రికా పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం




ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన కర్రే వీరస్వామి స్వప్న దంపతుల కుమార్తె చక్రికా పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లాలోని రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కర్రె వీరస్వామి మాట్లాడుతూ తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్,కర్రే రాజశేఖర్,జోగు ఉదయ్,నరేంద్ర పవన్, మను తదితరులు పాల్గొన్నారు.

## ముందు మీ చెల్లెకు సమాధానం చెప్పు కేటీఆర్

# మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కేటీఆర్ నీ బుద్దరా?న్ మాటలు బంద్ చెయ్.. అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు.ఇంట్లో వస్తున్న సమస్యలు పరిష్కరించుకోలేక ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్న కేటీఆర్ మాటలు ఎవరూ పట్టించుకోరని అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ మీద బీజేపీ అక్రమంగా పెట్టిన కేసులు బూచిగా చూసుకొని ఎర్రి పప్పలాగా మాట్లాడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ,రాహుల్ గాంధీ మీద పెట్టిన కేసులు ఎలాంటివో దేశ ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ నాయకుల కంటే ముందు కేటీఆర్ మాట్లాడటం అనేది బీఆర్ఎస్ బీజేపీకి ఏజెంట్‌గా మారిందని నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చిన దొంగల కుటుంబం కేటీఆర్ దని, అవినీతి గురించి, రేవంత్ రెడ్డి గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు.బీజేపీ మీద రేవంత్ రెడ్డి ఎలా పోరాటం చేస్తున్నారో కనీస అవగాహన లేని సన్నాసి కేటీఆర్ అని మండిపడ్డారు. తెలంగాణని పిండి పిప్పి చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసిన మీరు చెప్తే ఎవరు వింటారు కేటీఆర్.. ఫస్ట్ నీ ఇంట్లో నుంచి బయటికి పోయి నిన్ను దొంగగా చిత్రీకరించిన నీ చెల్లికి సమాధానం చెప్పు.. అని నిలదీశారు. గతంలో ఎన్నిసార్లు మిమ్మల్ని దిగిపోమన్న సిగ్గు, లజ్జా లేకుండా దిగిపోనిది మీ పరిస్థితి అని పేర్కొన్నారు. కేటీఆర్ ఆవేశం, ఆత్రుత అంతా తన పరిస్థితి డోలాయమానంలో పడ్డది అనేది కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. కేటీఆర్ పార్టీలో వచ్చిన సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని దేశం కోసం పోరాటం చేసినట్లు కేటీఆర్ ఆయన చేసిన యాక్టింగ్ ను ఎవరు నమ్మరని అన్నారు. నువ్వు ముందు నీ ఇంటిని సరిదిద్దుకో కేటీఆర్.. రేవంత్ రెడ్డి మీద మీరు, బీజేపీ పెట్టిన కేసులను ఎదుర్కొనే దమ్ము సత్తా ఆయనకు ఉందని అన్నారు. మీ అయ్య, మీ బావ కాళేశ్వరంలో మీ చెల్లె లిక్కర్ కేసులో నువ్వు ఈ ఫార్ములా కేసులో పూర్తిగా కురుకుపోయి.. ఏమి చేయాలో తెలియని పరిస్థితి లో కేటీఆర్ కామెంట్స్ చేస్తున్నారని సభ్య సమాజానికి తెలుసన్నారు.



# పేద ప్రజలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలానికి చెందిన పాల్వాయి చిన్న ఖాజా ఉస్సేన్ 60,000,మహ్మద్ రఫీ 36,000,మల్దకల్ కుర్వ శ్రీనివాసులు 60.000,మద్దెలబండ వినోద్ 60000, కిష్టన్న 60,000,వడ్డే నల్లన్న 28,000 మొత్తం 3,04,000/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. చేతులమీదుగా అందజేశారు...ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ పేద నిరుపేద కుటుంబానికి అండగా ప్రభుత్వ సహాయ నిధి కింద సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అందజేస్తుందన్నారు,ప్రతి ఒకరు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,నీలిపల్లి ప్రకాశ్,బాలకృష్ణ నాయుడు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అహ్మద్ ఆలీ,అయ్యప్ప,ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప, జంగం శేఖరయ్య,చేపల చిన్న,సిక్కిల మల్దకల్,నాగన్న,తిమ్మప్ప,లక్ష్మణ్, ధోని ఆంజనేయులు,మేస్త్రీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## నంబాల కేశవరావు మృతిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య



ప్రజా గొంతుక న్యూస్,(మే24) సూర్యాపేట: సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మృతిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. అనారోగ్యానికి గురైన కేశవరావుతో సహా 27 మంది నక్సల్స్ ను పట్టుకొచ్చి బూటకపు ఎన్ కౌంటర్ చేయడం హేయమైన చర్య అని ఈ బూటకపు ఎన్ కౌంటర్ ను ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు, బుద్ధి జీవులు, ప్రజాస్వామికవాదులు, ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. నక్సల్స్ ఆరు నెలపాటు కాల్పుల విరమణ పాటిస్తున్నామని ప్రకటించినా కానీ నక్సల్స్ ని అంతం చేసేలా కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపేలా కూంబింగ్ చేపట్టడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి తక్షణమే కర్రెగుట్టల్లో కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కును కాలరాయడం అన్యాయం అన్నారు. కగార్ ఆపరేషన్ పేరుతో నక్సల్స్ ను నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వ అనాలోచిత యోచనను విరమించుకోవాలని సూచించారు.కగార్ ఆపరేషన్ పేరుతో వేలాది మందిని పోలీస్ బలగాలను మోహరించి పరిసరప్రాంతాల ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం శోచనీయమని తెలిపారు. తక్షణమే కగార్ ఆపరేషన్ ను నిలిపివేసి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాక

## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఈ నెల 26న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బల్మూర్ మండలంలోని గట్టుతుమ్మెన్ గ్రామానికి రానున్నారు. ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ సందర్భంగా గట్టుతుమ్మెన్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరిశీలించారు. స్థానిక నాయకులతో కలిసి సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, అచ్చంపేట ఒకటో వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్,డీసీసీ కార్యదర్శి కాశన్న యాదవ్, మైలారం శ్రీనివాసులు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ టౌన్ లోని భగత్ సింగ్ నగర్ చర్చి దగ్గర వివాహ వేడుకల్లో పాల్గొన్న...






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 24 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా ఉప సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పాల్వాయి రంజిత్ కుమార్,భరత్,నరేష్,అంజి,లవన్ ప్రసాద్ బాబు,అశోక్,అనిల్ రాజు,కృష్ణలు,తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన

# దేప భాస్కర్ రెడ్డి

ఎర్రకుంట లోని పెట్రోల్ పంపు నుంచి పింకు ప్యాలెస్ వరకు వరద సమస్య



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలోని ఎర్రకుంట%ఢ% షాహిన్ నగర్ ప్రాంతంలో మహేశ్వరంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పర్యటించారు. ఎర్రకుంటలోని పెట్రోల్ పంపు నుంచి పింక్ ప్యాలెస్ వరకు దెబ్బతిన్న రోడ్డును ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ విషయమై ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జ్ కేఎల్లార్ సహకారంతో 47 లక్షల రూపాయల నిధులు మంజూరు అయిందని తెలిపారు.ఎర్రకుంట బిలాల్ మజీద్ నుంచి ప్రధాన రహదారి వరకు డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంతో పాటు ఉమర్ ఫారూఖీ మసీదు వరకు నూతనంగా రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రహదారి నిర్మాణంతో శ్రీశైలం వెళ్లే వాహనదారులకు వెసులుబాటు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్ రామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షైక్ జహంగీర్ మాజీ కౌన్సిలర్బి.యాదగిరి, అబ్దుల్ భారీ,యూసఫ్ ఖాద్రి,తయ్యాబ్ దహని,మస్నా రవికుమార్, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు,

## తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం కేఎల్ఆర్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కాసేపట్లో (4పీఎం) జరగనుంది. పార్టీ సంస్థాగత బలోపేతం, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాల రివ్యూ, వచ్చే స్థానిక ఎన్నికల సమయత్తంపై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, బూత్ అధ్యక్షులు, దేవాలయ, మార్కెట్ కమిటీ సభ్యులు, మండల, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొనాలి.ఇట్లు...కిచ్చెన్నగారిలక్ష్మారెడ్డి కార్యాలయం.తుక్కుగూడ - మహేశ్వరం నియోజకవర్గం.

## అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు



ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి మే 24)శనివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం అంబుజిపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న కూడా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తాసిల్దార్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల అకాల వర్షాలు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచినా కూడా వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు భరోసా కల్పించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు వెనువెంటనే జమ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు.ఈరోజు వరకు 2 లక్షల 60. వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.30 లక్షల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు.అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట నుంచి మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉన్నాయని చెప్పారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా120 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు

## మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క








ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సింగరేణి సంస్థ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో చదువుకున్న ప్రతి వ్యక్తి మేధస్సు ఈ సమాజానికి అందించాలని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ముందుకెళ్తుంది చదువుకున్న ప్రతిబిడ్డ ఖాళీగా ఉండకుండా వారి మేధస్సు సమాజానికి ఉపయోగపడాలని ప్రజా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో భాగంగా ఇప్పటికే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి ప్రజా ప్రభుత్వం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంతోపాటు మరో 30 వేల మందికి ఉద్యోగ నియామకానికి సంబంధించిన ప్రక్రియ నడుస్తుంది బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తుంది ఉద్యోగ అవకాశాలు రానటువంటి నిరుద్యోగ యువతీ యువకులు వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడటానికి 9,000 కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం ద్వారా తోడ్పాటు అందిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా అధికారులు వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి నాయకులను పరామర్శించిన

# శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామానికి చెందిన దోమ గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గణేష్ నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బిజెపి నాయకులు కొండల్ యాదవ్ ని కూడా నివాసానికి వెళ్లి పరామర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, మాజీ సర్పంచులు సురేష్, శ్రీరాములు యాదవ్, గ్రామ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, రఘువీర్, మల్లేష్, రమేష్, కిషోర్, కృష్ణ మరియు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల మధ్య ఉండే లీడర్లకే గుర్తింపు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేఎల్ఆర్ మాట్లాడారు.ప్రజల మధ్య ఉన్న నాయకులకే పార్టీ పదవులు, భవిష్యత్ లో టికెట్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో సహా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ ఇందిరమ్మ కమిటీల తుది నిర్ణయం ప్రకారమే జరుగుతుందని మరోసారి అన్నారు కిచ్చెన్న.సన్నబియ్యం వల్ల పేదలకు మంచి అన్నం సహా మధ్యతరగతికి ఆర్థిక భారం తగ్గిందన్నారు.ఇందిరమ్మ ఇళ్లను మధ్య ఆపకుండా ఉండేందుకే 60గజాల్లో ఇల్లు కట్టుకోవాలన్న నిబంధన ప్రభుత్వం పెట్టిందన్నారు లక్ష్మారెడ్డి.దామాషా ప్రకారమే వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయింపునకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ అన్నారు.జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంతో బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర నాయకత్వం బీజేపీ చేస్తున్న ఆరాచకాలను వివరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలు, పార్టీ అనుబంధ నాయకులు, మహిళ నాయకురాళ్లు, బూత్, గ్రామ, వార్డు, డివిజన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ లో భారత సాయుధ దళాల విజయ సూచికగా తిరంగ యాత్ర





ప్రజా గొంతుక న్యూస్/రాయికల్ మే 24 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో మనం సైతం దేశం కోసం నినాదంతో ఆపరేషన్ సింధూర్ దిగ్విజయం లో భారత సాయుధ దళాల గౌరవ సూచికంగా తిరంగ యాత్రలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల బిజెపి శ్రేణులు రాయికల్ పట్టణ అధ్యక్షుడు కూర్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు యాత్ర ప్రారంభించగా పహెల్గమ్ లో మన హిందూ సోదరులను వారి కుటుంబ సభ్యుల ముందే అతి కిరాతకంగా మతం అడిగి మరీ కాల్చి చంపిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఎరివేసే భాగంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో మన దేశ త్రివిధ దళాలు సమన్వయంతో పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయగా పాకిస్థాన్కు తగిన బుద్ధి చెప్పిన భారత సాయుధ దళాల కు గౌరవార్థం ఈ తిరంగా యాత్ర చేయడం జరిగిందని హిందువులందరూ ఏకతాటిపై నడిచి అసాంఘిక శక్తులను ప్రాలదోలి భరతమాతను కాపాడుకుంటూ ఈ భరతావని సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఇది హిందూ ఐకమత్య చైతన్యం తోటే సాధ్యమవుతుందని తెలిపారు ఇట్టి యాత్రలో బిజెపి పట్టణ అధ్యక్షులు కూర్మ మల్లారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ ,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బన్న సంజీవ్, కునారపు భూమేష్, శ్రీకాంత్ రెడ్డి, సామల్ల సతీష్, సాయి రాజ్ గౌడ్, నరేందర్, సీనియర్ నాయకులు కుర్మ నారాయణరెడ్డి,మల్లారెడ్డి,గాజెంగి అశోక్,ఆసరి మల్లేష్ బొమ్మకంటి రాంగోపాల్, మోటకాడి మోహన్ రెడ్డి, అల్లె నరసయ్య, దాసరి సంతోష్, తొగిటి గోపి, రాజేష్, గంగా రాజం, వెంకటాద్రి,రాజేశం, రాయికల్ సీనియర్ సిటిజన్ బొంగోని భూమా గౌడ్, నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ఐజ నుండి హైదరాబాద్ కువెళ్లేఎక్స్,ప్రెస్,బస్సుకి బదులుగా,సూపర్,డీలక్స్ బస్సు..

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.జోగులాంబగద్వాలజిల్లాఅయిజపట్టణప్రజలకు మరియు పరిసరాల ప్రాంతాలప్రజలకుతెలియజేయడంఏమనగా,ప్రతిరోజు రాత్రి వేళలో 11:00గంటలకుఅయిజ నుండిహైదరాబాద్కవెళ్ళేఎక్స్,ప్రెస్,బస్సును25052025నుండిఎక్స్,ప్రెస్,బస్సుకిబదులుగాస ూపర్,డీలక్స్,బస్సునునడపడంజరుగుతుందనిగద్వాలడిపోమేనేజర్,తెలిపారు.అలాగేప్రతిరోజు రాత్రి12:30కుహైదరాబాద్నుండిఅయిజకువచ్చేబస్సునికూడఎక్స్,ప్రెస్,సర్వీస్,కిబదులుగాస ూపర్,డీలక్స్,సర్వీస్,కుమార్చడంజరిగిందని,తెలంగాణ,రాష్ట్రంలో మహిళలకు ఆధార్ కార్డు ఫ్రీ బస్సు ఉండడం తో, డీలక్స్ సర్వీస్ లో ఆధార్ కార్డు వర్తించదనిఈవిషయాన్నిజిల్లాప్రజలుగమనించాలని డిపో మేనేజర్ తెలియజేశారు.

## దొడ్డి తాతారావు అధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన మైపా రాజేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో లింగాపురం గ్రామానికి చెందిన మైపా రాజేష్ బి.ఆర్.ఎస్ పార్టీ కి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగింది.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్ కుప్పాల నిరంజన్.ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్ బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వరరావు. ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాంబాబు పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.గోర్ల రాజబాబు.పంజా రాజు.తడికల బుల్లేబ్బాయి.కట్టం కన్నారావు.యండమూరి సుజనా. యన్నమూరి సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# దాత్రుత్వంతో స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ..

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గేటు వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న సిబ్బంది పైకి ద్విచక్ర వాహనం దూసుకురావడంతో ఒక వృద్ధుడికి స్వల్ప గాయాలు కావడం జరిగింది..మహేశ్వరం నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని మహేశ్వరం నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం గేటు వద్ద జరిగిన సంఘటనను చూసి కాన్వాయ్ ఆపి బాధితున్ని పరామర్శించి హాస్పిటల్ కు పంపించి దాత్రుత్వం చాటుకున్న సబితా ఇంద్రారెడ్డి... తో పాటు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ,బిమిడి.జంగారెడ్డి ,నందినేని నరేందర్ రెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గం ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు లచ్యానాయక్ ,వెంకటరాజిరెడ్డి ,మహేశ్వరం మండలం పిఎ.సిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,వద్ది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు...

## క్రీడా స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి.!



తిరుమలాయపాలెం ప్రజాగొంతుక న్యూస్మండల పరిధిలో నీ చెంద్రుతండా గ్రామానికి చెందిన క్రీడాకారులకు బి ఆర్ ఎస్ నాయకులు కీసర సంకీర్త రెడ్డి క్రికెట్ కిట్లు మరియు వాలీబాల్ కిట్టును శనివారం ఆ గ్రామ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడా స్ఫూర్తితో యువకులు ముందుకు వెళ్లాలని, క్రీడల్లో ముందుకు సాగాలంటేసాధననేముఖ్యమని తెలిపారు. బోడ నవీన్, బోడ నితిన్, బోడ అఖిల్, వాసు యాదవ్, అఖిల్, సంతోష్, నరేష్, సందీప్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో

## సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ






ప్రజా గొంతుక న్యూస్,(మే24) సూర్యాపేట: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సిటి టాలెంట్ స్కూల్ విద్యార్థిని జి.శ్రీజ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిందని స్కూల్ కరస్పాండెంట్ ఆర్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మురళి లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీజ ఎంపిసి, ఎంబైపిసిలో 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించిందని తెలిపారు. బి. ప్రణవి రాష్ట్ర స్థాయిలో ఎంపిసిలో 9 వ ర్యాంకు, ఎంబైపిసి లో 32 వ ర్యాంకు సాధించిందన్నారు. సాయి సృజన ఎంపిసి లో 17వ ర్యాంకు, ఎంబైపిసిలో 9 వ ర్యాంకు సాధించిందని, ప్రజ్ఞారెడ్డి ఎంపిసి లో 19వ ర్యాంకు, ఎంబైపిసిలో 20 వ ర్యాంకు సాధించిందని అన్నారు. న్యూ విజన్ స్కూల్ విద్యార్థి యస్మిన్ ఎంపిసి లో 34 వ ర్యాంకు, ఎంబైపిసిలో 46 వ ర్యాంకు సాధించాడని తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు 100 లోపు తొమ్మిది ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు, విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి, సిటీ ఎలైటి హైస్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సన్నకారు రైతులకు ఏ షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలంలో చిన్న సన్నకారు రైతులకు ఏ షరతులు లేకుండా రేషన్ కార్డులను ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగు జానేసు మండల నాయకులు మర్రి ప్రేమ్ కుమార్ మండల ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే నబి సాహెబ్ మండల యూత్ నాయకుడు మందా నాగరాజు ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చిన్న సన్న కారు రైతులకు ట్రాక్టర్ ఉంటే రేషన్ కార్డు లేదని చెప్పడం చాలా బాధాకరం ఒకపక్క రుణమాఫీ కాక రైతు భరోసా లేక ఉన్న కాస్త కూసో పొలం తాకట్టు పెట్టి ట్రాక్టర్ తెచ్చుకొని పొలం సాగు చేసుకోవడం కోసం రైతు ఎంతో బాధపడుతున్నారు ఇటువంటి తరుణంలో ట్రాక్టర్ ఉంటే రేషన్ కార్డులు లేదని ప్రభుత్వం చెప్పటం ఎంతో బాధాకరమని అన్నారు. మహా నాయకుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రతి రైతుకు చిన్న సన్నకారు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నో ఇబ్బందులు పడుతూ బాధలు పడుతూ ఆరుగాలం పండించిన పంటలకు మద్దతు ధర లేక సతమతమవుతున్న రైతులకు ట్రాక్టర్ ఉంటే రేషన్ కార్డు అని చెప్పడం ఎంతో బాధాకర%శీ% అని అన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనికోరారు.

## ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ విజయవంతం







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై దృష్టి పెట్టాలివిద్యార్థులకు గుణాత్మక విద్యనందిస్తూ ,నైతిక విలువలు పెంపుందించాలిశిక్షణా తరగతుల ముగింపులో కోర్స్ డైరెక్టర్, మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ మధిర సీపీస్ ఉన్నత పాఠశాలలో గత 5 రోజులుగా (ఈ నెల 20 నుండి 24 వరకు)మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ ముగిసింది.ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశం లో కోర్సు డైరెక్టర్ యం ఈ ఓ వై.ప్రభాకర్ మాట్లాడుతూ 5 రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం విజయవంతం గా ముగిసిందని ఈ కార్యక్రమ విజయవంతం లో తోడ్పాటు నందించిన రిసోర్సు పర్సన్ లకు ఉపాధ్యాయ సంఘ నాయకులకు,ఉపాధ్యాయులందరికి విద్యాశాఖ తరుపున అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా శిక్షణలో నేర్చుకున్న అంశాలను అన్నింటిని పాఠశాలలల్లో అమలు పరచాలని ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం పై దృష్టిపెట్టాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని ,ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన పిల్లి నరసింహారావు ఎండీ రఫీ ఎండీ జమీర్ జె విశ్వనాథం ఎస్ కె హసీనా వి వి ఎన్ రాజు డి మహేంద్రకుమార్ ఎండి.మహ్మద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు



టిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాటు మొదలైందని పార్టీ అధినేత కేసీఆర్ కూతురు స్వయంగా కేసీఆర్ కు పలు ప్రశ్నలు సంధిస్తూ లేఖ రాయడం రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ, పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసం చేసి అక్రమంగా కోట్ల రూపాయలను సంపాదించిన కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పి కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పంపించారని వారు తెలిపారు. కెసిఆర్ మీద నమ్మకం లేక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిర్ణయించుకొని భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించి టిఆర్ఎస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పారని వారు తెలిపారు. కెసిఆర్ సొంత కూతురు కల్వకుంట్ల కవిత కెసిఆర్ చుట్టూ నాలుగు దయ్యాలు ఉన్నాయని ఆ నలుగురిని దూరం పెడితే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని బహిరంగంగా తండ్రికి ఉత్తరం రాయడం టీఆర్ఎస్ నాయకుల్లో భయం పుచ్చుకున్నదని వారు అన్నారు. సొంత పార్టీని చక్కదిద్దుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి పరిపాలన పై దుష్ప్రచారం చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని వారు ఎద్దేవ చేశారు. అమెరికా నుండి హైదరాబాద్ కు చేరుకున్న కల్వకుంట్ల కవిత తండ్రికి తానే ఉత్తరం రాసానని బహిరంగంగా చెప్పడంతో టిఆర్ఎస్ నేతల్లో అలజడి మొదలైందని సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న టిఆర్ఎస్ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఉండాలని లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. కెసిఆర్ కు పట్టిన దయ్యాన్ని వదలగొట్టాలంటే జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాకు తీసుకు వస్తే ఆ దయ్యాలను పంపిస్తామని కవిత కు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్ నియోజకవర్గా కార్యదర్శి ఉమ్మడి సందీప్ యువజన కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి జమ్మికుంట పట్టణ %చీూఖ×% అధ్యక్షులు బిసాడి వంశీ జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ అకినపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు



## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 90.706 కిలో ల గంజాయి దహనం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం వన్ టౌన్ త్రీ టౌన్ ఖమ్మం రూరల్ ఖానాపురం హావేలి కూసుమంచి నేలకొండపల్లి తిరుమలాయపాలెం వైరా తల్లాడ సత్తుపల్లి వేంసూరు వివిఎం బంజర ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నరు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవాడి.... కళ్ళల్లో ఆనందం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో... లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేసి అలాగే ముగ్గు పోయించి భూమి పూజ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు త్రిప్పిశెట్టి సుదర్శన్, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు,వట్టెల లింగం, ఏర్పుల లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తార్నాక శ్రీను, సూరం శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్ కుమార్ ,కారోబార్ రాజు, యాదయ్య,రాము, శ్రీను, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది






# లంచం తీసుకుంటూ ఏసీబీకీ పట్టుబడ్డ ఎస్సై



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శంకర్ పై ఏసీబీ అధికారులు శనివారం రైడ్ చేశారు. జగద్గిరిగుట్టలో హరి కమల్ పాడ్ బ్యాండ్ అనే డీజే నిర్వహిస్తున్న ఓ వ్యక్తిపై గత కొద్ది రోజుల క్రితం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద ఎస్సై శంకర్ కేసు నమోదు చేశాడు.కేసు నమోదు అనంతరం డీజే సౌండ్ సామాగ్రిని పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన డీజే సౌండ్ సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు కేసు నమోదు కాబడిన వ్యక్తి నుండి ఎస్సై రూ.15 వేలు లంచం డిమాండ్ చేశాడు.సదరు బాధితుడు ఎస్సై వేధింపులు తాళలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.దీంతో ఎస్సై శంకర్ ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో విచారిస్తున్నారు.

# ఈసీఐఎల్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర జవానులకు ఘనంగా నివాళి అర్పిస్తూ, హైదరాబాద్‌లోని ఈసీఐఎల్ ప్రాంగణంలో తిరంగా ర్యాలీ నిర్వహించబడింది. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసి పాకిస్తాన్ నుండి దేశాన్ని రక్షించిన భారత సైనికుల సాహసం, త్యాగం అమరమైన దృక్పథంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. జాతీయ జెండాలతో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటిచెప్పారు. “దేశానికి సేవ చేసిన జవానుల త్యాగాలను గుర్తు చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. యువతలో దేశభక్తిని నూరిపోసే దిశగా ఇది చారిత్రక ఘట్టంగా నిలుస్తుంది,” అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ మాట్లాడుతూ, “సైనికుల సేవలను మనము ఎప్పటికీ మరిచిపోలేం. ప్రతి పౌరుడూ తమ వంతు బాధ్యతగా దేశం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కాప్రా పతాంజలి శాఖ సభ్యులు శ్రీధర్, గురునాథ్ రెడ్డి, వెంకటేష్, రఘు రామ్, ఆర్ఎస్ఎస్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహవేడుకకుహాజరైన1987-88 బ్యాచ్,కి చెందిన మిత్ర బృందం...

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.కర్నూలుజిల్లాఈ,తాంద్రపాడు గ్రామానికిచెందిన జంగాలవజ్రమ్మ,జంగాల బుచ్చన్న దంపతులకుమారుని(నవీన్,కుమార్,వెడ్స్,మేఘన)వారిస్వగృహంనందుజరిగినవివాహవేడుకక ు,బుచ్చన్న,క్లాస్,మేట్స్,అయిన1987-88 బ్యాచ్ కి చెందిన పదవతరగతి పూర్వపుమిత్రులువివాహవేడుకకుహాజరైనూతనవధూవరులకుఅక్షింతలువేసి,ఆశీర్వదించి,వారి దాంపత్యజీవితంసుఖ సంతోషాలతోవర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ నూతన వధూవరులనుదీవించారు.తమమిత్రునిమీదఉన్నప్రేమ,ఆప్యాయతనుచాటుకున్నపూర్వపుమిత్ర ులుపెద్దఇస్మాయిల్,గంటేపోగునాగరాజ్,రాముడు,పెద్దబాబు,రామాపురం.తిరుమలరావుఅనం తరంపూర్వపుమిత్రులకుబుచ్చన్నవిందుఏర్పాటుచేసిమిత్రులమీదతనకున్నఅభిమానాన్నిచాటుకు న్నాడు.

## ఐదవ రోజు టీచర్ ట్రైనింగ్ విజయవంతం




గండీడ్ మే 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బాలుర ఉన్నత పాఠశాలలో 5 రోజుల టీచర్స్ ట్రైనింగ్ లో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల మరియు ప్రాథమికోన్నత పాఠశాలల టీచర్లు,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్స్ అందరు పాల్గొని ట్రైనింగ్ ను విజయవంతం చేయడం జరిగింది. ఆర్.పి లను విద్యాధికారి శాలువలతో సన్మానం చేశారు. తర్వాత విద్యాధికారిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో. మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్, డి.ఆర్.పి నోమేశ్వర్ రెడ్డి, డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, దయనంద్,కుర్మయ్య, శ్రీనివాస్, రవీందర్ పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.జి.యు. ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యారంగంలో మండలం ను రోల్‌మోడల్‌గా నిలుపాలి

ప్రజాగొంతుక,చౌడాపూర్:విద్యారంగంలో రాష్ట్రంలోనే చౌడాపూర్ మండలం ను రోల్‌మోడల్‌గా నిలుపాలని ఎంఈఓ రాంచందర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-చౌడాపూర్ లో ఐదవ రోజు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమం లో ఎంఈఓ రాంచందర్ పాల్గొని,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి.తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో బోధనా సామర్థ్యాలు పెంపొందేందుకు కృషి చేయాలన్నారు.ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులకు అక్షర జ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపర్చి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.విద్యార్థులకు తెలుగులో ధారాళంగా చదువడం,రాయడం వంటి నైపుణ్యాన్ని మెరుగు పర్చాలన్నారు. జూన్ 6 నుంచి ఉపాధ్యాయులందరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి పిల్లల పేర్లు నమోదు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మండల పరిధిలో ని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెటర్నరీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సురేష్ నాయక్‌కు మద్దతుగా గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రాజేంద్రనగర్ లోపీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ నాయక్ ఇటీవల సామాజిక న్యాయం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం మాట్లాడిన వీడియోలు, వ్యాసాలను యూనివర్సిటీ ఫ్యాకల్టీ గ్రూపులలో షేర్ చేసినందుకు ఆయనపై కొన్ని మనువాద శక్తులు ఉద్దేశపూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. యూనివర్సిటీ అధికారుల అనుమతి లేకుండా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించడాన్ని తెలంగాణ గిరిజన శక్తి తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ మాట్లాడుతూ, “అంబేద్కర్, జ్యోతిబా పూలే, సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో అణగారిన వర్గాల కోసం నిత్యం పనిచేస్తున్న సురేష్ నాయక్ లాంటి ప్రొఫెసర్లను టార్గెట్ చేయడం దారుణం,” అని పేర్కొన్నారు.వివేకంతో వ్యవహరించాల్సిన విద్యావ్యవస్థలో, కొంతమంది మనువాద శక్తులు ప్రొఫెసర్ ముసుగులో ఆలోచనా స్వేచ్ఛను అణచివేయాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటువంటి దుష్టశక్తుల దురాగతాలను గిరిజన శక్తి నిరసిస్తోంది. ప్రొఫెసర్ సురేష్ నాయక్‌కు తెలంగాణ గిరిజన శక్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని శరత్ నాయక్ స్పష్టం చేశారు.



## ఎంపీ వద్దిరాజు స్వర్గీయ ఆకుల అంజయ్యకు ఘన నివాళులు

ప్రజాగొంతుక/ ఖమ్మం/ మే /24రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు ఆకుల గాంధీ, తోట రామారావు తదితరులతో కలిసి శనివారం ఖమ్మం సారథినగర్ వాస్తవ్యులు స్వర్గీయ ఆకుల అంజయ్య నివాసాన్ని సందర్శించారు.ఆయన ఈనెల 9వతేదీన దివంగతులయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, గాంధీ, రామారావులు స్వర్గీయ అంజయ్య చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.అంజయ్య సతీమణి భరతమ్మ,కుమారులు శేఖర్,సత్యం, నర్సింహారావులను వారు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలి

## ఘనంగా సాయిరి జషిత్ భార్గవ్ జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్,(మే24) సూర్యాపేట :పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన సాయిరి సంజీవ, ఉజ్వల కుమారుడు సాయిరి జషిత్ భార్గవ్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాథ, వృద్ధులు, దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలోనే నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జషిత్ భార్గవ్ తల్లిదండ్రులు ఉజ్వల సంజీవ మాట్లాడుతూ తమ కుమారుని జన్మదిన వేడుకలను ఆశ్రమంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరు తమకు తోచినంతలో తోటి వారికి సహాయపడాలని అన్నారు.నిరాశ్రయుల మధ్య పుట్టినరోజు, పెండ్లి రోజు వంటి ముఖ్యమైన వేడుకలను జరుపుకొని, వారికి మనందరం ఉన్నామన్న భావన కలిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధనమ్మ, జయమ్మ, సామాజిక సేవా కార్యకర్త మామిడి పరంధాములు, నవీన్, వేణు, కిరణ్, తిరుమలేష్,ఆశ్రమ నిర్వాహకులు దేవరకొండ వనజ, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా మహిళ కన్వీనర్ గా మద్దెల భావని

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల కాంతం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్(శీరాంపూర్ నస్పూర్ కొల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన దళిత, బహుజన,మహిళ ఉద్యమ నాయకురాలు మద్దెల భవాని ని తెలంగాణ అంబెద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా మహిళ కన్వీనర్ గా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం నియమించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం మాట్లాడుతూ కొంత కాలంగా క్రియాశీలక సభ్యులుగా పనిచేసిన మద్దెల భావాని ని వారి ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి జిల్లా మహిళ కన్వీనర్ గా నియమించడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళ కమిటీల ఏర్పాటుతో పాటు దళితుల సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. అనంతరం మహిళ కన్వీనర్ మద్దెల భావాని మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం కి ధన్యవాదాలు తెలిపారు. సంఘ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. దళితుల సమస్యలపై మహిళల సమస్య లపై ఉద్యమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్, మానకొండూర్ మాజీ జెడ్ పి టి సి కొండ్రా స్వరూప కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ రావు,సుద్దాల లక్ష్మణ్,మీసాల సాయిలు,కాదసి ప్రభాకర్,అనిల్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## 2025 పాలిసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం ఈరోజు విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో సరయు 120మార్కులకు గాను 109 మార్కులతో రాష్ట్రస్థాయి187వ ర్యాంక్, ప్రణవి 106 మార్కులతో 339వ ర్యాంక్, వెంకట వర్షిత్ 107 మార్కులతో 481 ర్యాంక్, చరిత 103 మార్కులతో 529 ర్యాంక్ శాహిస్త 99 మార్కులతో 1340 ర్యాంకు మాన్విత 94.5 మార్కులతో 1357 ర్యాంకు హమ్సికా 91 మార్కులతో 1823 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల నలుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 11 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్చం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల మహేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్,పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి , ముత్యాల రామలింగ రెడ్డి , తోట్ల చంద్రశేఖర్, సంత ప్రకాష్ రెడ్డి , మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి ,నేరెళ్ల సతీష్ రెడ్డి,నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి,రాజు రెడ్డి , కనకట్ల జలంధర్, ముప్పారపు సాగర్ మిర్త్రి శీను, నక్క అనిల్, సుల్తాన్ సుదర్శన్ , కటకం వినయ్ , గుర్రం వెంకన్న , వెంకటేష్ , మర్రి లక్ష్మణ్, దూడం రామాంజనేయులు, చిరుత మారుతి, తాళ్ల హరినాథ్, ఎండి ఇమామ్, ప్రసాద్,ప్రతాప్,సదాశివ రెడ్డి, కంటే అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై కమిషన్ వేయడం అవివేకం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని చెప్పినా గాని కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేయడం కాంగ్రెస్ ప్రభుత్వం అవివేకమని దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ లీగల్ అడ్వైజర్ కొత్త మల్లేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ ఆయన శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. దేశానికే ధాన్యాగారముగా నిలిచేలా చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి అనేక దశాబ్దాలుగా ఎడారిగా ఉన్న తెలంగాణలో సెలయేరులను పారించే విధంగా పాలించిన కేసీఆర్ పై అడ్డగోలు కమిషన్ల పేరుతో ఆయనను అబాసిపాలు చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు జీవనాడిగా ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆయన ఖర్చు ఎంతో సరైన లెక్కలు కూడా తెలవని ఈ పాలకులకు లక్ష కోట్ల అవినీతి జరిగిందని నోటికొచ్చినట్టు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ఖర్చు 90000 కోట్ల రూపాయల్లో అయిందని గత ప్రభుత్వ లెక్కలతో సహా చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వము రోజుకో మాట చెబుతూ ఉన్నదని ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్ను జస్టిస్ సతీష్ చంద్ర జస్టిస్ నాగరత్న లతో కూడిన ధర్మాసనం ఇటువంటి కేసులు వేసి న్యాయస్థానాల సమయాన్ని వృధా చేయవద్దని ప్రతివాదులకు తేల్చి చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం మళ్లీ కమిషన్ వేసింది అంటే వారికి న్యాయస్థానాలపై ఎంత అవగాహన ఉందో అర్థమవుతుందని, ఏది ఏమైనా కాళేశ్వరం ప్రాజెక్టు పై మళ్లీ కమిషన్ వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అని అన్నారు.

## అంజన్న జయంతి విజయవంతం



ప్రజా గొంతుక/మల్యాల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాము, కొండగట్టు శ్రీ స్వామి వారి పెద్ద జయంతి ఉత్సవములు,ఈ నెల 20-05-2025 నుండి 22-05-2025 వరకు ఛాత్తాద శ్రీవైష్ణవ ఆగమశాస్త్రానుసారముగా త్రయాహ్నిక త్రికుండాత్మక యాగము శ్రీస్వామి వారికి ( 3 ) రోజులు ప్రత్యేక అభిషేకములు, నిర్వహించబడినది. 22-05-2025 మద్యాహ్నము పూర్ణాహుతి, సాయంత్రము సహస్ర దీపాలంకరణ, గరుడవాహన సేవతో ఉత్సవములు అత్యంత వైభవముగా ముగిసినవి. శ్రీ హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవములకు సహకరించిన స్థానిక శాసన సభ్యులకు, జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కి, మరియు వివిధ జిల్లా స్థాయి అధికారులు, వివిద ప్రభుత్వ శాఖలు, రెవెన్యూశాఖ, పంచాయితిరాజ్ శాఖ, పోలీసు డిపార్టుమెంట్, వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఫైర్ సర్వీస్, విధ్యుత్ శాఖ, మిషన్ భగీరథ, వాటర్ సప్లయి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, సేవా సమితి సభ్యులు మరియు వివిద దేవాలయాల నుండి వచ్చిన డిప్యూటేషన్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బందికి, పాత్రికేయులకు మరియు ఎలక్ట్రాన్ మరియు ప్రింట్ మీడియా వారికి, జయంతి ఉత్సవములలో పాల్గొని సేవలు అందించినందులకు గాను పేరు పేరున శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కార్యనిర్వహణాధికారి శ్రీ కాంతారావు.

## మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో కంచర్ల లక్ష్మణాచారి



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఇంచార్జీ వైద్యుల అంజన్ కుమార్ శనివారం మల్యాల విచ్చేయగా మండల అధ్యక్ష, వివిధ గ్రామ అధ్యక్ష మరియు బ్లాక్ అధ్యక్ష పదవులకు నాయకుల నుండి పూర్తి బయోడేటాను ఇంచార్జీ స్వీకరిస్తున్న తరుణంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నామినేషన్ పత్రాలను మండల నాయకుల సమక్షంలో అందించినట్లు లక్ష్మణ చారి తెలిపారు.

## నేడే ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్




ప్రజా గొంతుక న్యూస్,(మే24) సూర్యాపేట:ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11,17 బాల, బాలికలకు చెస్ సెలక్షన్స్ నేడు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ఉదయం 10 గంటల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ అండర్ 11,17 బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు మరియు షీల్డ్స్,మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందిఇస్తామని మరియు ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.


## ప్రతి రైతు కిసాన్ క్రెడిట్ కార్డు తీసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని జై జవాన్ జై కిసాన్ అని బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అన్నారు అనంతరం మాట్లాడుతూ దేశానికి జవాన్ ఎంతనో రైతు అంతే అన్నట్టు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ తీసుకురావడం ఎంతో సంతోషకరంగా ఉన్నది జై కిసాన్ దేశంలో ప్రతి రైతును గుర్తించి దేశానికే ఒక వెన్నుముక రైతుని దేశం మొత్తం ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డు ప్రతి రైతు తీసుకోవాలని దేశంలో ఫసల్ బీమా యోజన పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీ అందే విధంగా ఎరువులకు విత్తనాలకు మరియు పురుగు మందులకు సబ్సిడీ వచ్చే విధంగా ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రతి రైతుకు ఉపయోగపడుతుందని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డ్ ఇవ్వడం జరుగుతుంది అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి”

“ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చొరవతో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం”




ఇల్లందు/ప్రజా గొంతుక న్యూస్: ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్తి అంతర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఇందుకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చోరావా చూపుతున్నారని ఇల్లందు మండల టిఆర్టియుటీఎస్ అధ్యక్షులు రమేష్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కార్యదర్శి జాటోత్ భాస్కర్ ఇల్లందు మండల అసోసియేట్ అధ్యక్షులు %జీ% శ్రీను మండల ఉపాధ్యక్షులు %ఎ% లక్ష్మణ్ గుండాల మండల ప్రధాన కార్యదర్శి %చీ% ప్రసాద్ గమరియు ఇల్లందు మండల సంఘ భాద్యులు %గూ% బాలాజీ వీర ప్రసాద్ %గూ% మోహన్ సొందు బాబు సంపత్ తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం నాయకులకు శిక్షణ తరగతులు

## కార్పొరేట్ సంస్థలకి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను ఆదాని అంబానీలకు అప్ప చెప్పడం కోసం నిరుపేదలైన ఆదివాసి గిరిజనులను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగమేనని ఈ ఆపరేషన్ కగార్ అని వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు బచ్చన్నపేటలోని పాత సినిమా థియేటర్ హాల్లో నిర్వహించారు. ఈ క్లాసులోకి ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ తరగతులకు మినలాపురం ఎల్లయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా రాపర్తి రాజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై క్లాస్ బోధించారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ పేద ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని అన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వంగ సంస్థలను సంపద సృష్టికర్తలైన కార్మికులు కర్షకులను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తాకట్టుపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. మధ్యాహ్నం క్లాసును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి కులం మతం పార్టీ అవగాహన అనే క్లాసును బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండ కింది బాల నారాయణ ,అన్న బోయిన రాజు ,పర్వతం నర్సింలు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, భైరగోని బలరాములు ,రామగళ్ళ అశోక్ ,ఎడబోయిన రవిందర్ రెడ్డి ,గంధమల్ల మనీ, కర్రె రాములు ,గంధమల్ల నరసింహ స్వామి,పొన్నాల రాజవ్వ,చొక్కామ్ సులోచన గంగరబోయిన బుచ్చమ్మ,హరిస్వర్ణ పాకాల కవిత స్వప్న,శిరీష,సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్లో జరిగిన ఎద్దుగూడెం గ్రామానికి చెందిన ఎద్దు ప్రభాకర్ కూతురు వివాహానికి అదేవిధంగా శ్రీనివాసా గార్డెన్ లో జరిగిన గోపరాజుపల్లి గ్రామానికి చెందిన లింగాల మల్లారెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవరకొండ రమేష్,యువ నాయకులు మ్యాకల రమేష్,అఖిల్ మాల,రాజేందర్ రెడ్డి,మహేందర్, సాయికిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎద్దు ప్రభాకర్ కూతురు, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ సిస్టర్ వివాహానికి రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, గంగం నరసింహారెడ్డి,అల్వాల ఎల్లయ్య ,జంగిటి విద్యనాథ్, కోడూరి మహాత్మ చారి, నారాయణరెడ్డి,బాలకిషన్,మసూద్,మల్లారెడ్డి, బాపురెడ్డి, రామకృష్ణ దాచేపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

## జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వివాహ దినోత్సవ వేడుకలు







ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి , జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జై రేవంత్ రెడ్డి జై మహేష్ కుమార్ గౌడ్, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ,సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, గిద్దెల రమేష్,సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, కోడువా టూర్ డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్,నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ,పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు ,శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, , పిన్నింటి బాబు రెడ్డి, పస్తం పోచయ్య, సిరిపాటి రామదాస్ ,చింతల కర్ణాకర్, దాచేపల్లి రాజయ్య, సందెల రాములు, అంబాల ఆగయ్య గౌడ్, దేవరకొండ రమేష్ ,అవధూత శ్రీనివాస్ ,జంగిటి సిద్ధులు, కోక్కల కొండ బాబు, నీళ్ల కృష్ణవేణి ,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు విరాళాల వెల్లువ...

## విరాళాలు అందిస్తూ దైవభక్తి చాటుకుంటున్న నాయకులు....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,సదాశివపేట గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళాలు అందిస్తూ భక్తులు, నాయకులు దైవభక్తిని చాటుకున్నారు. జిల్లా సందీప్11116, జంగిటివిద్యనాథ్11116, పోతులవెంకటేష్11116, దొంతులరాజు11116, కొయ్యటి శ్రీనివాస్,11116, కొండివెంకటరెడ్డి21000, ఈదులకంటి రామ్ రెడ్డి17116 విరాళం అందించారు. ఈ సందర్భంగా మండలంలో, జిల్లాలో ,రాష్ట్రంలో ఉన్న భక్తులు విగ్రహ ప్రతిష్టకు విరాళాలుఅందించిసహకరించగలరని ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ సభ్యులు కోరారు.







